**ఆంధ్రప్రదేశ్ హైకోర్టు - అమరావతి**

**గౌరవనీయులైన శ్రీ జస్టిస్ జి. శ్యాంప్రసాద్**

**W.P.N.o. 12765 ఆఫ్ 2019**

**3 సెప్టెంబర్, 2019**

మోహన్ పోరే ... పిటిషనరు

Vs

స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రిప్రెసెంటెడ్

బై ప్రిన్సిపల్ సెక్రెటరీ, హోమ్ డిపార్ట్మెంట్,

అమరావతి ,గుంటూరు జిల్లా

మరియు వగైరాలు ... ప్రతివాదులు

**ఆర్డరు**

1. ఈ రిట్ ఆఫ్ మాండమస్ పిటిషన్ను , పిటిషనరు/భర్త అనధికారిక 4వ ప్రతివాది మరియు ముగ్గురు అధికారిక ప్రతివాదులకు వ్యతిరేకంగా దాఖలు చేసినారు. ఈ రిట్ నందు, పిటిషనరు, అతడిని పోలీస్ స్టేషన్కు పిలిపించి గంటల తరబడి ఉంచినందువల్ల, 1 నుండి 3 ప్రతివాదులకి తన వ్యక్తిగత జీవితం మరియు స్వేచ్ఛలో జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరడమైనది.

2. పిటిషనరు తరపు న్యాయవాది మరియు హోంశాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది వాదనలు విన్నారు.

3. పిటిషనరు, 18.06.2019న పశ్చిమ బెంగాల్‌లోని అదనపు జిల్లా జడ్జి, 5వ కోర్టు, పశ్చిమ్, మేదినీపూర్, పశ్చిమ బెంగాల్, కోర్టులో 4వ ప్రతివాది పై, విడాకుల పిటీషన్ (FCOP) Mat. సూట్ నంబర్.320/ 2019న దాఖలు చేసినట్లు, పిటిషనరు తరఫు న్యాయవాది సమర్పించారు. ఆ పిటీషన్ తదుపరి విచారణ తేదీ 04.09.2019. పిటిషనరు కేసు ఏమిటంటే, 02.07.2018న కోల్‌కతాలో కుటుంబ పెద్దల ముందు పంచాయితీ జరిగి పిటిషనరు మరియు 4వ ప్రతివాది మధ్య అవగాహన కుదిరింది. ఆ అవగాహన ప్రకారం 4వ ప్రతివాది కుమార్తె సంక్షేమం చూడాలని, పిటిషనరు మరియు 4వ ప్రతివాది విడివిడిగా జీవించాలని అవగాహనకు వచ్చారు. ఆ అవగాహన నిబంధనలు మరియు షరతులు వ్రాతపూర్వకంగా తగ్గించబడ్డాయి. ఆ తర్వాత పిటిషనరు విడాకుల కోసం పైన పేర్కొన్న FCOPని దాఖలు చేశారు. ఆ అవగాహన తర్వాత పెద్దలు పంచాయితీలో అంగీకరించిన MOUలోని నిబంధనలకు విరుద్ధంగా4వ ప్రతివాది విజయవాడ మహిళా పోలీస్ స్టేషన్లో పిటిషనరుపై ఫిర్యాదు చేశారు. వాస్తవానికి, పిటిషనరు ప్రైవేట్ వ్యాపారం చేస్తూ, 4వ ప్రతివాదికి మరియు అతని కుమార్తెకు క్రమం తప్పకుండా మెయింటెనెన్స్ చెల్లిస్తున్నాడు. అయినప్పటికీ కూడా, 4వ ప్రతివాది పిటిషనరుకు చెందిన ఆస్తులను క్లెయిమ్ చేస్తూ, విజయవాడలో ఉన్న కొన్ని ఆస్తులను ఆమె పేరు మీద బదిలీ చేయమని అతనిపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఆ కనెక్షన్ లో, ఆమె పోలీసుల ముందు ఫిర్యాదు చేసింది మరియు 10.08.2019న 2వ ప్రతివాది-స్టేషన్ హౌస్ ఆఫీసర్, మంగళగిరి టౌన్ పోలీస్ స్టేషన్, పిటిషనరును బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. పిటిషనరు గురించి విచారించడానికి పిటిషనరు సోదరుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడల్లా, పిటిషనరు తన కస్టడీలో లేడని 2వ ప్రతివాది తెలియజేస్తున్నాడు. పిటిషనరు యొక్క తదుపరి కేసు ఏమిటంటే, ఈ సందర్భంగా 2వ ప్రతివాది పిటిషనరు బంధువులకు ఎటువంటి అరెస్ట్ నోటీసును జారీ చేయలేదు మరియు అతను 14.08.2019న W.P.No.11374/ 2019 ప్రకారం ఈ కోర్టు ముందు రిట్ ఆఫ్ హెబియస్ కార్పస్ పిటిషన్‌ను దాఖలు చేసినప్పటికీ, 21.08.2019న, పిటిషనరు సొసైటీలో స్వేచ్ఛగా తిరుగుతున్నాడని పోలీసులు తెలియజేయడంతో ఆ పిటిషన్‌ను మూసివేశారు.

4. పిటిషనరు యొక్క ప్రధాన ఫిర్యాదు ఏమిటంటే, 2వ ప్రతివాది పిటిషనరును మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు మరియు అతని ఆస్తిని 4వ ప్రతివాది పేరుపై నమోదు చేయమని బలవంతం చేశారు.

5. ఈ కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులకు సంబంధించి, పిటిషనరు మరియు 4వ ప్రతివాది మధ్య వివాహ వివాదం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. 2వ ప్రతివాది  పిటిషనరును పోలీస్‌స్టేషన్‌కు పిలుస్తున్నట్లు పోలీసులపై ఆరోపణలతో, ఈ కోర్టు లో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు కాగ , ఆ తర్వాత దానిని మూసివేశారు. 'స్పందన' కార్యక్రమం పేరుతో పోలీసులు పిటిషనరును, 4వ ప్రతివాదిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, పోలీసులు సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతోంది.  పోలీసులు పార్టీల మధ్య ఉన్న విషయాలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు అని ఒక నిర్ధారణకు రావడానికి,ఈ కేసులో ప్రాథమిక సమాచారం ఉంది.  ఆ ప్రక్రియలో, సమస్యను పరిష్కరించే పేరుతో పోలీసులు పిటిషనరును పోలీస్ స్టేషన్‌కు పిలిపించే అవకాశం ఉంది. పిటిషనరుకు సమస్యను పరిష్కరించేందుకు ఆసక్తి లేకుంటే, పోలీసులు ఆ విషయాన్ని ఆ దశలోనే వదిలేయాలి. ఇప్పుడు విషయం బయటకు వెళ్లింది లేదా దాటిపోయి,   పిటిషనరు తన వ్యక్తిగత జీవితం మరియు స్వేచ్ఛలో పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని రిట్ పిటిషన్ దాఖలు చేయడం ద్వారా ఈ కోర్టును ఆశ్రయించారు.

6. ఈ కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితుల దృష్ట్యా, ఏదైనా శాంతిభద్రతల సమస్య ఉంటే తప్ప, వివాహ లేదా పౌర వివాదాలలో పోలీసులు జోక్యం చేసుకోకూడదని గమనించాల్సిన సమయం ఆసన్నమైంది. వైవాహిక మరియు పౌర వివాదాలను పరిష్కరించడానికి నిర్దిష్ట వేదికలు సృష్టించబడ్డాయి. తమ వివాదాల పరిష్కారం కోసం ఆ ఫోరమ్‌లకు వెళ్లాల్సిందిగా పోలీసులు పార్టీలను సూచించాలి.

7. పై పరిశీలనలతో, రిట్ పిటిషన్ పరిష్కరించబడింది. ఖర్చులకు సంబంధించి ఆర్డర్ లేదు. ఇతర పిటిషన్లు, ఏవైనా పెండింగ్‌లో ఉంటే, అవి కూడా మూసివేయబడతాయి.